తెలుగు దినపత్రిక

సూర్యోదయ వార్త

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 47 | గురువారం12.11. 2026 | పేజీలు :4 | వెల: 2

హైడ్రా కమిషనర్, శంషాబాద్ తహసీల్దార్‌కు హైకోర్టు షాక్



- వచ్చే మంగళవారం ఇద్దరూ వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశం
- సమన్లు జారీ చేసినా విచారణకు రాకపోవడంపై న్యాయస్థానం అసహనం

భారత చరిత్రకు మహా సౌధం

రూ.3,230 కోట్లతో 'యుగే యుగీన్ భారత్' మ్యూజియంకు కేంద్ర కేబినెట్ ఆమోదం



- నార్త్, సౌత్ బ్లాక్ భవనాల్లో భారీ మ్యూజియం నిర్మాణం
- ప్రపంచంలోనే అతిపెద్ద ప్రదర్శనా స్థలంగా రికార్డు
- 2027 ద్వితీయార్థంలో తొలి గ్యాలరీ ప్రారంభం
- ఏడాదికి కోటి మంది సందర్శకుల రాక అంచనా

నాలుగు శాతం రిజర్వేషన్లను తొలగించే ప్రసక్తే లేదు

మూసీ రివర్ ఫ్రంట్ పరిసరాల్లో నైట్ ఎకానమీ అభివృద్ధి

జాతీయ విద్య, మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మైనారిటీలకు కల్పించిన నాలుగు శాతం రిజర్వేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, తొలగించే ప్రసక్తే లేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ బంజారా భవన్‌లో నిర్వహించిన జాతీయ విద్య, మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఇటీవల ఢిల్లీ నుంచి వచ్చిన ఒకరు తెలంగాణలో తమ ప్రభుత్వం ఏర్పడగానే మైనారిటీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారని, ఇలాంటి బాటసారులు వస్తుంటారు.. పోతుంటారు తప్ప వారిని ఎవరూ పట్టించుకోరని ఎద్దేవా చేశారు.

మూసీ రివర్ ఫ్రంట్ పనులు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మూసీ రివర్ ఫ్రంట్ పరిసరాల్లో నైట్ ఎకానమీ కార్యకలాపాలను విస్తరించడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. గౌలిగూడ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో విస్తరణ పనులు వచ్చే రెండు నెలల్లో ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, వి. హనుమంతరావు, ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, టెమ్రీస్ వైస్ చైర్మన్--ప్రెసిడెంట్ ఫహీం ఖురేషీ, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, కార్యదర్శి షఫీయుల్లా, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ పేరిట అందించే జాతీయ స్థాయి పురస్కారాన్ని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు, ప్రొఫెసర్ అమీర్ ఉల్లాఖాన్‌కు ప్రదానం చేశారు. మఖ్దూం మొహియుద్దీన్ పేరిట రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని రిటైర్డ్ తహసీల్దార్ ఖమర్ సుల్తానాకు ప్రదానం చేశారు. తెల ంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సీఎం అవార్డులు అందజేసి అభినందించారు.

నగరాభివృద్ధికే చెరువుల పరిరక్షణ



హైదరాబాద్: 'నాకు ఎలాంటి స్వార్థం లేదు.. ఎవరిపైనా కోపం లేదు. కేవలం ప్రకృతిని పరిరక్షించి, భవిష్యత్తు తరాలకు అందించాలనేదే నా కోరిక. అందుకే నగరాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్నాం. అందులో భాగంగానే చెరువుల్ని పరిరక్షిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మాదాపూర్‌లోని శిల్పారామం ఎదురుగా హైడ్రా అభివృద్ధి చేసిన తమ్మిడికుంట చెరువును ఆయన బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు.

'ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి, నాకు రాజకీయ, సైద్ధాంతిక భిన్నాభిప్రాయాలు ఉన్నా కొన్నింటిలో మాత్రం ఏకాభిప్రాయం. మూసీ అభివృద్ధి అనేది వాటిలో ఒకటి. ఆయనకు చదువుతో, నాకు అనుభవంతో వచ్చిన అభిప్రాయం అది. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టుతో ఏ ఒక్కరికీ నష్టం జరగకుండా చేసే బాధ్యత నాది. దక్షిణ కొరియాలో ఇంత కన్నా కలుషిత నదిని అభివృద్ధి అక్కడే లేక్, నైట్ ఎకానమీ ఏర్పాటు చేశారు. ప్రపంచంలో నదీ పరివాహక ఎకానమీ ఉన్న నగరాలు అభివృద్ధి పథంలో నడిచాయి. రాజకీయాలకు అతీతంగా అందరూ ఓ వేదిక పైకి రావాల్సిన సమయం ఇది? మొత్తం 55 కి.మీ. మూసీ అభివృద్ధి పనుల్లో 21 కి.మీ పనులు త్వరలోనే ప్రారంభించబోతున్నాం.

రైతుల రుణాలు రీషెడ్యూల్ చేయాలి



- రేవంత్‌కు రాష్ట్రంలో కరువు కనిపించడంలేదా
- నా గడ్డంపైనే రేవంత్‌కు ఫికర్
- ప్రతి వ్యవసాయ కూలీకి నెలకు రూ.వెయ్యి చొప్పున చెల్లించాలి
- ప్రధాని మోదీ మనసులో తెలంగాణకు చోటు లేదా?
- సంక్షేమ సారథి కేసీఆర్‌ను మళ్లీ గెలిపించుకోవాలి
- నిర్మల్ రైతు గర్జన సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సోనియా గాంధీపై కంగనా రనౌత్ తీవ్ర వ్యాఖ్యలు

- 'అనుమానాస్పద విదేశీయురాలు' అంటూ విమర్శలు

15 సెకన్లలో 30 రౌండ్ల కాల్పులు

కుల్గామ్ సీఆర్పీఎఫ్ క్యాంప్‌పై ఉగ్రదాడి!



స్వీడ్చతలో హైదరాబాద్ నంబర్ వన్!

- తెలంగాణలో అత్యంత పరిశుభ్రమైన నగరంగా భాగ్యనగరానికి గుర్తింపు
- స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26లో జీహెచ్ఎంసీకి పురస్కారం
- రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్
- జీహెచ్ఎంసీ, హెచ్ఎండీపీ అధికారులకు సీఎం అభినందనలు

2



స్వచ్ఛతలో భాగ్యనగరం మరోసారి సత్తా చాటింది. స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26లో అత్యంత పరిశుభ్రమైన నగరంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా సీఎం హర్షం వ్యక్తం చేస్తూ అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు అభినందనలు తెలిపారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకే భారత్ సమ్మిట్-2



- రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలపై అంతర్జాతీయ స్థాయి చర్చలు
- 13, 14న హైదరాబాదులో భారత్ సమ్మిట్ నిర్వహణ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



భారత్ సమ్మిట్ కాదు.. యాంటీ భారత్ సమ్మిట్

- హామీలన్నీ అమలు చేశాకే రాహుల్, ప్రియాంక తెలంగాణలో అడుగు పెట్టాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధ్వజం

3

మాతృ అభయ ఫౌండేషన్ సేవా గుణం తోగ్గూడెం విద్యార్థులకు దుస్తుల పంపిణీ



పినపాక,నవంబర్ 11,(సూర్యోదయం వార్త)

పినపాక మండలం, తోగ్గూడెం గ్రామంలోని జిఎస్ఎస్ చైల్డ్ కేర్ సెంటర్‌లో మాతృ అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు విద్యార్థులకు ఘనంగా దుస్తులు పంపిణీ చేశారు.ఫౌండేషన్ అధ్యక్షులు రామటెంకి రమేష్ సోదరులు రామటెంకి నరసింహారావు, వెంకన్నలు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు స్వయంగా దుస్తులు అందజేశారు.సొంత గడ్డపై తమ సేవా భావాన్ని చాటుకుంటూ, విద్యార్థులకు అండగా నిలుస్తున్న మాతృ అభయ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షులు రామటెంకి రమేష్-దేవి దంపతుల సేవలను స్థానికులు ఎంతో అభినందించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిఎస్-ఎస్ చైల్డ్ కేర్ సెంటర్ టీచర్ మైపా రమాదేవి, ఇంచార్జ్ బడే సాగర్, గ్రామస్థులు గాంధర్ల సాంబశివరావు, ఊకే కోటి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వంటిల్లు నూతన రెస్టారెంట్ ప్రారంభోత్సవం..

ముఖ్యఅతిథిగా హాజరైన యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య.





ఏటూరు నాగారం. నవంబర్ 11 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరునాగరం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న ఝాన్సీరాణి ఆధ్వర్యంలో బుధవారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ వంటిల్లు రెస్టారెంట్ ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సీతక్క కుమారుడు యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య పాల్గొని రిబ్బన్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు వారు నూతనంగా ప్రారంభిస్తున్న వ్యాపారంలో నాణ్యత లోపించకుండా ఉన్నతంగా రాణించాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు,ప్రజా ప్రతినిధులు చైర్మన్లు, డైరెక్టర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

ధర్మవరం సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం..





వాజేడు. ములుగు జిల్లా. నవంబర్ 11 (సూర్యోదయ వార్త)

– ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలకు ముఖ్య గమనిక నేడు గురువారం 12.11.2026 న చీకుపల్లి దగ్గర ధర్మవరం 33 కెవి లైన్ రోడ్ క్రాసింగ్ పనులు ట్రీ కటింగ్ పనులు జరుగుతుంది దీని కారణంగా మధ్యాహ్నం 2.00 గంటల నుండి 5:30 వరకు విద్యుత్ అంతరాయం కలుగును. వినియోగదారులు సహకరించగలరని కోరారు. అంతరాయం కలిగిన మూడు గంటల కరెంటును మరల రాత్రి 3ఫేస్ రైతులకు ఇవ్వబడును వినియోగదారులు గమనించగలరు.

క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ ఆశాలత

చర్ల, 2026నవంబర్ 11,సూర్యోదయ వార్త న్యూస్ :

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవడం ద్వారా తల్లిదండ్రుల కన్న కలలను సాకారం చేయాలని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు.బెస్త కొత్తూరు గ్రామానికి చెందిన రైతు నల్లూరి రామకృష్ణ సతీమణి తులసికుమారి జ్ఞాపకార్థం కుమారుడు,కోడలు నల్లూరి రూప్ చంద్,శిరీష దంపతులు వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం,శబరి బాలికా నిలయం విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేసారు.ఈ సందర్భంగా నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీ కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆశాలత మాట్లాడుతూ వనవాసీ సంస్థ కేవలం ఆదివాసీల అభ్యున్నతి కొరకు ఏర్పాటు చేసినదని తెలిపారు.విద్య,వైద్యం అందచేస్తూ వారికి భరోసా



ఇస్తోందని వెల్లడించారు.సంస్థ ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం తీసుకోదని, దాతల ద్వారానే నిదులను సేకరిస్తుందని వెల్లడించారు. వనవాసీకు నల్లూరి కుటుంబం అందిస్తున్న సేవలు మరువలేనిదని పేర్కొన్నారు.చిన్నారుల చదువులకు వారు ప్రతి ఏటా తమ సహకారం అందిస్తున్నారని,ఇటువంటి దాతలు తమకు లభించడం సంతోషకరమని అన్నారు. విద్యార్థులు దాతల సహకారంను వృదా చేయకుండా



చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిలయ కమిటీ సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్,నల్లూరి కృష్ణార్జున్ రావు దంపతులు, సూరిబాబు దంపతులు,ఇతర కుటుంబ సభ్యులు పెద్దాడ గీతానంద్,హితానంద్, నిలయ ప్రముఖ్ లు వరలక్ష్మి,సంతోష్,ముఖేష్, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రేమతో చిరు కానుక..!

- **సోషల్ మీడియా వేదికగా పాఠశాలపై అభిమానం..**
- **విద్యార్థుల కోసం వాటర్ డిస్పెన్సర్ బహూకరణ!**
- **విద్యార్థుల అవసరాన్ని గుర్తించి ముందుకొచ్చిన మనీషా, నాని(నాగభూషనం)..**

వెంకటాపురం. నూగూరు. నవంబర్ 11(సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామానికి చెందిన మనీషా , నాని ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా ఎంపీపీ ఎస్ మరికాల కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడు కాపుల విజయ్ ఉపాధ్యాయుడు విద్యార్థుల అభ్యున్నతి కోసం చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు, పిల్లల ప్రతిభను వెలికితీస్తున్న వీడియోలను చూసి ఎంతో స్ఫూర్తి



పొందారు.పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడేలా ఏదైనా చేయాలనే మంచి ఆలోచనతో, తమ వంతు సహాయంగా వాటర్ డిస్పెన్సర్‌ను బహూకరించారు.వారి సహకారంతో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం మరింత మెరుగుపడనుంది. ప్రత్యక్ష పరిచయం లేకపోయినా సోషల్ మీడియా ద్వారా ఒక ప్రభుత్వ పాఠశాలతో అనుబంధం ఏర్పరచుకొని, విద్యార్థుల అవసరాల కోసం స్పందించడం అభినందనీయం. ఉద్యోగం హైదరాబాద్‌లో.. కానీ మనసు మాత్రం పల్లెటూరి బడి పిల్లల కోసం స్పందించింది!ఈ సందర్భంగా విద్యార్థుల



పట్ల ప్రేమతో, పాఠశాల అభివృద్ధికి సహకరించిన మనీషా. నాని దంపతులకు పాఠశాల ఉపాధ్యాయుడు కాపుల విజయ్ ఉపాధ్యాయుడు విద్యార్థుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యం ఎంతో అవసరం. ఇలాంటి సహకారాలు మరెందరికో స్ఫూర్తిగా నిలవాలి...

డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం..!


- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అధ్యక్షతన పలు కార్యక్రమాలు..

ఏటూరు నాగారం. ములుగు జిల్లా. నవంబర్ 11 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ఏటూరునాగారంస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవం(నేషనల్ ఎడ్యుకేషన్ డే) వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ సిహెచ్. వెంకటయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ---- స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా వ్యవస్థ పునాదులను బలోపేతం చేయడంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యతోనే సమాజ వికాసం –



దేశాభివృద్ధి సాధ్యమవుతాయని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని, విద్యార్థులలో విద్యా దృక్పథాన్ని పెంపొందించడానికి, దేశ విద్యా విధాన మూలాలు మౌలానా ఆజాద్ ఆశయాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన ఉండాలని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిబ్బంది మొక్కను నాటారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలెంటీర్స్ కళాశాల



ఆవరణాన్ని శ్రమదానం చేసి. శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ (ఐఓఏసి) కో-ఆర్డినేటర్ డా. పి. జ్యోతి ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ (డబ్ల్యూ ఈ సి) కన్వీనర్ కనీస్ ఫాతిమా, అధ్యాపకులు , జీవవేణి, సంపత్, శ్రీధర్, రమేష్,భాస్కర్,శేఖర్, భావన, శ్రీకాంత్, ప్రశాంతి, సుమలత, నాన్-టీచింగ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు...

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటాం

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ కుంజ సూర్య

- మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 11(సూర్యోదయ వార్త. ప్రతినిధి)

మంగపేట మండలం పూరేడుపల్లిలో కొప్పుల విజయలక్ష్మి మృతి చెందగా వారి కుటుం బాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయ కులు తో కలిసి తెలం గాణ యువజన సెక్రెటరీ కుంజ సూర్య పరామర్శించారు. శనిగకుంటలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంజా పూర్ణచందర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించిన కుంజ సూర్య కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా



కల్పించారు.మొట్ల గూడెంలో కుడుముల శ్రీనివాస్ మృతి చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకు లతో కలిసి కుంజ సూర్య పరామర్శించి మనోధర్యం కల్పిం చారు.ఈ కార్యక్ర మంలో మంగపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేట్టిపల్లి వెంకటేశ్వర్లు,ములుగు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు అయ్యోరి యానయ్య,భద్రాచలం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ పూజారి సురేంద్రబాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాడిషా ఆదినారాయణ,జిల్లా అధికార ప్రతినిధి యూత్ కాంగ్రెస్ ఎడ్ల నరేష్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి జంగం భానుచందర్,మండల కోశాధికారి చాదా మల్లయ్య,మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఎర్రంగాని సురేష్, డైరెక్టర్ బోడ బురయ్య, మండల అధికార ప్రతినిధి తాతినేని హరికృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నూతన కంటి రాజు, మండల సీనియర్ నాయకులు లక్ష్మీపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు బూర్గుల సతీష్,పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు ఐదు అంశాల్లో పోటీలు..

ఏటూరు నాగారం. నవంబర్. 11(సూర్యోదయ వార్త)

ఏటూరు నాగారం ములుగు డివిజన్లో గిరిజన ఆశ్రమ పాఠ శాలల విద్యార్థులకు ఏటూరునాగారంలో ఐదు క్లబ్ ల ఆధ్వ ర్యంలో వ్యాసరచన. ప్రసంగ. పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతలుగా జస్విక. రిషిత. అక్షయ. అంకిత. ప్రియాంక నిలి చారు. వీరు ఈనెల నవంబర్ 13 న జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఐ టి డి ఏ డి డి . జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటిడిఓ అజయ్ కుమార్ పాల్గొన్నారు.





విధులు నిర్వహిస్తుండగా గుండెపోటు.. ఫీల్డ్ అసిస్టెంట్ మృతి.



వెంకటాపూర్. ములుగు నవంబర్. 11(సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ నిమ్మల నరసయ్య బుధవారం ఉదయం మృతి చెందాడు వి బిజీ రాంజీ పథకం విధులు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఆయన మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. నరసయ్య మృతిపై సర్పంచ్ పెండాల అశోక్ తీవ్ర దిగ్భాంది వ్యక్తం చేశారు..

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఏటూరు నాగారం విద్యార్థిని..

ఏటూరు నాగారం. నవంబర్. 11 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి.)



ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని అక్షర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్ 14 హై జంప్ పోటీల్లో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఈ ఆర్ పి ఏ కేశవరావు. కోచ్. భావన. వ్యాయామ ఉపాధ్యాయుడి రాజు. తదితరులు విద్యార్థిని అభినందించి జాతీయ స్థాయిలోనే ప్రతిభ సాటాలని ఆకాంక్షించారు..

పుట్టినరోజు వేడుకల్లో మానవత్వపు పరిమళం!

ఆయమ్మకు చీర.. చిన్నారులకు కానుకలు..

పాఠశాలకు పచ్చని బహుమతి..





వెంకటాపురం. నూగూరు. నవంబర్ 11 (సూర్యోదయ వార్త.)

పుట్టినరోజంటే తనకు బహుమతులు రావాలని కాదు.. తన వల్ల నలుగురి ముఖాల్లో చిరునవ్వులు విరియాలని ఆలోచించింది ఆ చిన్నారి. ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎంపీపీ ఎస్ మరికాల కొత్తూరు పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న మనస్వి రామ్ తన పుట్టినరోజును బుధవారం వినూత్నంగా, సేవాభావంతో జరుపుకుని అందరి ప్రశంసలు అందుకుంది.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మామిడి మొక్కను నాటి, దానిని దత్తత తీసుకుని పెంచే బాధ్యతను స్వీకరించింది. ప్రతిరోజూ పాఠశాలను శుభ్రంగా ఉంచేందుకు కష్టపడే ఆయమ్మ శ్రమను గుర్తించి ఆమెకు చీరను బహూకరించింది. తన కోసం కాకుండా, తనతో పాటు చదువుకునే పిల్లల ఆనందం కోసం పెన్సులు, పెన్సిళ్లు, ఇతర విద్యా సామగ్రిని అందించింది. అంతేకాకుండా విద్యార్థులందరికీ చాక్లెట్లు పంచింది.నవంబర్ 11న భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, గొప్ప విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని పాఠశాలకు బహూకరించి తనలోని విద్యాభిమానాన్ని చాటుకుంది.ఒక మొక్కతో ప్రకృతికి మేలు చేసింది.. ఒక చీరతో శ్రమకు గౌరవం ఇచ్చింది.. విద్యా సామగ్రితో స్నేహాన్ని పంచింది.. ఆజాద్ చిత్రపటంతో విద్యకు విలువనిచ్చింది.చిన్న వయసులోనే ఇంతటి గొప్ప ఆలోచనతో తన పుట్టినరోజును పదిమందికి ఉపయోగపడేలా జరుపుకున్న మనస్వి రామ్ నిజంగా అభినందనీయురాలు. పిల్లలకు పుస్తక పాఠాలే కాదు.. ఇలాంటి మంచి పనుల ద్వారా జీవిత విలువలను నేర్పించడమే నిజమైన విద్యకు నిదర్శనం..

చరిత్రక రామప్పపై ఉత్కంఠ వీడేనా..!



వెంకటాపూర్. ములుగు జిల్లా. నవంబర్ 11 (సూర్యోదయ వార్త)

– ములుగు జిల్లా వెంకటాపూర్ లో ప్రతిపాదించిన పివిఎన్ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. గనీ తవ్వకాల ప్రపంచ వారసత్వ సంపద అయినా రామప్ప ఆలయానికి భూగర్భ జలాలు కు ముప్పు వాటిల్లిందని స్థానికులు. రామప్ప ఆలయ కమిటీ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్ జి టి) సుమోటోగా విచారణ చేపట్టగా రామప్పకు ఎలాంటి ప్రమాదం లేదని సింగరేణి అధికారుల స్పష్టం చేశారు..

బోధపురం జిపిఎస్ పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించాలి

ఏటూరు నాగారం ఐటీడీఏ డిడి కి వినతి పత్రం అందజేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్ బృందం.

వెంకటాపురం. నూగూరు. నవంబర్. 11 (సూర్యోదయ వార్త.)

ఐ టి డి ఏ ఏటూర్ నాగారం డిడి నీ బుధవారంఆదివాసి సంక్షేమ పరిషత్ బృందం కలిసి వెంకటాపురం మండలం బోదా పురం గ్రామం జిపిఎస్ పాఠశాలలో 42 మంది విద్యార్థులకు ఉంటే ఒకే టీచర్ ఉన్నారు అక్కడ ఇంకో టీచర్ నియమించాలని వినతి పత్రం అందజేశారు.. అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉ యిక శంకర్ మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతంలో ఐటిడిఏ పరిధిలో ఉన్న ఆశ్రమ హై స్కూల్ జిపిఎస్ స్కూల్లో ఉపాధ్యాయులు లేక కొన్ని జిపిఎస్ పాఠశాలలు మూసివేసిన వీ ఎన్నో ఉన్నాయి ఆదివాసుల కోసం ఎన్నో స్కూల్ ఏర్పాటు చేస్తూ విద్య పరంగా చదువుకోవడానికి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తూ మని కల్లబొల్లి మాటలు చెబుతూ సవితి ప్రేమగా చూపిస్తూ చదువు పై నిర్లక్ష్యం చేస్తూ చదువుకు ఆదివాసి విద్యార్థులను దూరం చేస్తున్న పాలక ప్రభుత్వాలు పై ఉ యిక శంకర్ ఆగ్రహం చేశారు బోధపురం జిపిఎస్



పాఠశాలలో వెంటనే శో రవ తీసుకొని ఒక టీచర్ ను నియమించాలని ప్రభుత్వాన్ని ఉయిక శంకర్ డిమాండ్ చేశారు అలాగే ప్రతి జిపిఎస్ పాఠశాలలో సింగిల్ టీచర్ ఉన్న దగ్గర ఇంకో టీచర్ ను నియమించాలని లేకపోతే ఐటీడీఏ ముందు ధర్నాచేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు బోధపురం జిపిఎస్ స్కూలు కి పాత బిల్డింగ్ కూలిపోయే ప్రమాదం ఉంది వర్షాకాలంలో పిల్లలు కూర్చొని చదువుకోవడానికి వీళ్లు లేకుండా వర్షం వలన కురుస్తుంది కాబట్టి కొత్త బిల్డింగ్ నిర్మించాలని కూడా డిడి నీ అడగడం జరిగింది. జిపిఎస్ స్కూల్లో పనులు ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ద్వారా టీచర్ ఫోటో దిగి పే సెంటర్ హెచ్ ఎం లాగిన్ కి పంపించాలి అదేవిధంగా ఎండిఎం యాప్ ద్వారా టీజీ స్కూల్ ఎడ్యుకేషన్ ఎంతమంది విద్యార్థులు స్కూలుకు హాజరయ్యారు (అటెండెన్స్) వారి వివరాలు రిపోర్టు పంపించాలి .విద్యార్థుల తో టీచర్ ప్రేర్ చేయిస్తున్న ఫోటో తీసి పై అధికారుల కు యాప్ ద్వారా పంపించాలి.ఫోన్ సిగ్నల్ లేకపోతే ఆ సమయం అంత ఇక్కడే టీచర్ సమయం గడిసి పోతుంటే విద్యార్థులకు స్కూల్లో ఒక టీచరు ఉన్న అతను ఇంకెప్పుడు విద్యార్థులకు చదువు చెప్పగలరు . ఇలా అదనపు పనులు ఉండటం వలన జిపిఎస్ స్కూల్లో సింగిల్ టీచర్ ఉన్న విద్యార్థులకు చదువు ఎలా చెప్పగలరని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఉయిక శంకర్ డిమాండ్ చేశారు.డిడి కలిసిన బృందంలోఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు కనితి శేషారావు జిల్లా కార్యదర్శి సోడి శరత్ కుమార్ ఉప సర్పంచ్ తెల్లం ఆనంద్ కుమార్ కోర్స నాగేంద్ర బాబు సబ్కా సాయికుమార్ పూజారి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు..

ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా. ప్రమాణాలు మెరుగు పరచాలి..

- **ప్రభుత్వాలు. అధికారులు స్థానిక యంత్రాంగాలుచర్యలు తీసుకోవాలని.**
- **జీ పి ఎస్ పి విద్యార్థి నాయకులు పూనెం నితిన్ డిమాండ్..**

వెంకటాపురం. నూగూరు. నవంబర్ 11(సూర్యోదయ వార్త.)

ఏజెన్సీ ప్రాంతంలో విద్యావ్యవస్థ కుంటుపడుతుందని, విద్యా ప్రమాణాలు తగ్గుతూ వస్తున్నాయని, గొండ్వానా విద్యార్థి సంక్షేమ పరిషత్ నాయకులు పూనెం నితిన్ దొర ఆరోపించారు.వెంకటాపురం మండలం చొక్కాల గ్రామంలో బుధవారం ఆదివాసులతో సమావేశమై గొండ్వానా విద్యార్థి సంక్షేమ పరిషత్ నాయకులు నితిన్ దొర మాట్లాడుతూ.వెంకటాపురం మండల కేంద్రంగా విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి ముఖ్యమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఉపాధ్యాయుల హాజరు పర్యవేక్షణ,ఉపాధ్యాయులు పాఠశాలలకు క్రమం



తప్పకుండా హాజరయ్యేలా చూడటం,బినామీ లేదా అనధికారిక వ్యక్తులతో పాఠశాలలు నడిపించడంపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అభ్యసన సామర్థ్యాల పెంపు కేవలం మార్కులపైనే కాకుండా విద్యార్థుల్లో ప్రాథమిక అభ్యసన చదవడం,రాయడం,సామర్థ్యాలను మెరుగుప రచడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు.గిరిజన ప్రాంతాల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని మరియు పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంచడానికి నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఏకోపాధ్యాయ బడుల బలోపేతం,గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్న ఏకోపాధ్యాయ పాఠశాలల్లో అవసరమైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య అందించాలని కోరారు.అధికారుల తనిఖీలు మండల విద్యాధికారులు (ఎం ఈ ఓ లు) విధిగా పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి,లోటుపాట్లను సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన,గుణాత్మక విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సబక సత్యనారాయణ,సబక శేఖర్,అట్టం సాయిబాబు ,కోడం కళ్యాణ్, పాయం నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 21న సారపాక, తాళ్లగొమ్మురులో టీజేఎంయూ ద్వితీయ మహాసభలు

టీజేఎంయూ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించిన దేవస్థానం ఈవో దామోదర్ రావు

భద్రాచలం, నవంబర్ 11(సూర్యోదయ వార్త న్యూస్) :

తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) ఆధ్వర్యంలో నవంబర్ 21వ సారపాక, తాళ్లగొమ్మురు లో నిర్వహించనున్న పినపాక, భద్రాచలం నియోజకవర్గ స్థాయి ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో కే దామోదర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న మహాసభలు



విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం భద్రాచలం పేపర్ బోర్డు ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి మహాసభల ప్రచార కరపత్రాన్ని అందజేశారు. మహాసభల విజయవంతానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. సారపాక గ్రామ పంచాయతీ ఫంక్షన్ హాల్ (రైతు వేదిక సమీపంలో) నిర్వహించనున్న ఈ మహాసభలకు పినపాక, భద్రాచలం నియోజకవర్గాల పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా రంగాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎంయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. ఉదయ రాఘవేంద్ర, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు గోగికార్ రామలక్ష్మణ్, అశ్వారావుపేట డివిజన్ అధ్యక్షులు హనుమంతరావు, మండల అధ్యక్షులు శ్రీమన్నారాయణ, నాయకులు సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడు యాలం నాగమల్లయ్య కుటుంబాన్ని పరామర్శ

పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు..

పినపాక., నవంబర్ 11 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సూర్యోదయ వార్త)

– భద్రాది కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు యాలం నాగమల్లయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా యాలం నాగమల్లయ్య మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, వారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఉపాధ్యాయుడిగా ఎంతోకాలం విద్యార్థులకు విద్యాబోధన చేసిన నాగమల్లయ్య మరణం



బాధాకరమని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ తొలేం కళ్యాణి, డైరెక్టర్ యేసుబాబు, జిల్లా ముఖ్య



నాయకులు, ఆత్మ కమిటీ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

భూ రీసర్వేను కలెక్టర్లు పర్యవేక్షించాలి: మంత్రి పొంగులేటి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వేను జిల్లా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రీ సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో, పారదర్శకంగా పని చేయాలని స్పష్టం చేశారు. రీ సర్వే పూర్తయిన తర్వాత భూ యజమానులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని తెలియజేసేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. నోటీసులు జారీ చేసిన అనంతరం ప్రతి 15 రోజులకు ఒకసారి సంబంధిత గ్రామాల్లో చాటింపు నిర్వహించాలని, కలెక్టర్లు తప్పనిసరిగా ఆయా గ్రామాల్లో పర్యటించి రైతుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. బుధవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. రెవెన్యూ రికార్డుల్లో నమోదైన భూమి విస్తీర్ణం ఎంత? రీ సర్వే అనంతరం గుర్తించిన విస్తీర్ణం ఎంత? అనే వివరాలను భూ యజమానులకు తక్షణమే తెలియజేయాలని ఆదేశించారు. భూ యజమానులకు ఎలాంటి సందేహాలు, అపోహలు లేకుండా సర్వే ప్రక్రియపై పూర్తి సమాచారాన్ని అందించాలన్నారు.

పాలేరు నియోజకవర్గాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని, నియోజకవర్గ పరిధిలోని మొత్తం 141 రెవెన్యూ గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వేకు ప్రతి మండలానికి రెండు సర్వే బృందాలు, రెండు రోవర్లను సమకూర్చినట్లు తెలిపారు. ప్రస్తుతం 708 రోవర్లతో సర్వే కొనసాగుతోందని, మరో వారం రోజుల్లో అదనంగా 400 రోవర్లను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

రీ సర్వే నిర్వహణకు ప్రభుత్వం ఇప్పటికే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్ఓపీ) జారీ చేసిందని మంత్రి పొం గులేటి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఎస్ఓపీని సక్రమంగా అమలు చేస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా భిన్నమైన పద్ధతులు అనుసరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.



‘ఇట్లు అర్జున’ ఈవెంట్‌లో రామ్ చరణ్ టంగ్ స్లిప్.. ‘కాకా’ మూవీపై బిగ్ అప్‌డేట్!


మహేష్ రెడ్డి తనయుడు అనీష్ హీరోగా టాలీవుడ్‌కు పరిచయం అవుతున్న చిత్రం ‘ఇట్లు అర్జున’. మహేష్ ఉప్పల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు వెంకీ కుడుముల నిర్మాతగా వ్యవహరిస్తుండగా.. కింగ్ నాగార్జున సమర్పిస్తున్నారు. అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం జోరుగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల హైదరాబాద్‌లో గ్రాండ్‌గా మ్యూజికల్ కాన్సర్ట్ నిర్వహించారు. ఈ వేడుకకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. అయితే ఈ కార్యక్రమంలో చరణ్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ‘ఇట్లు అర్జున’ సినిమాలో హీరో అనీష్ మూగవాడి పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని ప్రస్తావించిన రామ్ చరణ్.. తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకంగా నిలిచిన ‘రంగస్థలం’ సినిమాను గుర్తుచేసుకున్నారు. “రంగస్థలం సినిమాలో నేను చేసిన మూగవాడి పాత్ర కంటే.. ఈ సినిమాలో అనీష్ చేస్తున్న మూగవాడి క్యారెక్టర్ ఇంకా పెద్ద హిట్ అవ్వాలి” అంటూ మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అయితే ఇక్కడే చరణ్ నోటి నుంచి చిన్న పొరపాటు దొర్లింది. ‘రంగస్థలం’ సినిమాలో ఆయన పోషించిన చిట్టిబాబు పాత్రకు వినికిడి లోపం ఉంటుంది. అంటే ఆ పాత్ర చెవిటిది కానీ మూగది కాదు. అయితే ప్రసంగం మధ్యలో ఫ్లోలో చరణ్ మూగవాడి పాత్ర అంటూ పేర్కొనడంతో అభిమానులు ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. సరదాగా మీమ్స్ కూడా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ అనస్వర రాజన్ గురించి కూడా రామ్ చరణ్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఆమె నటన అద్భుతంగా ఉందని ప్రశంసించారు. భవిష్యత్తులో టాలీవుడ్‌లో ఆమె మంచి స్థాయికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ‘ఇట్లు అర్జున’ సినిమాలో అనీష్, అనస్వర రాజన్ మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని, ఇద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చరణ్ అభిప్రాయపడ్డారు.అనస్వర రాజన్ ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా ‘కాకా’లోనూ నటిస్తున్నారు. ఈ విషయాన్ని ప్రస్తావించిన రామ్ చరణ్.. తన తండ్రి చిరంజీవిని గుర్తుచేసుకుంటూ సరదాగా వ్యాఖ్యానించారు. “అనస్వర మా నాన్నగారి ‘కాకా’ సినిమాలో కూడా అద్భుతమైన పాత్ర చేస్తోంది. అయితే మా నాన్నగారిలాగా ‘చిరు లీక్స్’ పేరుతో నేను ఆమె క్యారెక్టర్ ఏంటనేది ఇప్పుడే లీక్ చేయను” అంటూ నవ్వులు పూయించారు. ఇక ‘కాకా’ సినిమా విజయంపై రామ్ చరణ్ తన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. “ఈ సంక్రాంతికి ‘కాకా’ సినిమాతో మేం పక్కాగా బ్లాక్‌బస్టర్ కొడుతున్నాం” అంటూ ఎంతో కాన్ఫిడెంట్‌గా చెప్పారు. దీంతో అక్కడున్న మెగా అభిమానులు కేరింతలు, అరుపులతో సందడి చేశారు.

వరుస సినిమాలతో విజయ్ సేతుపతి బాక్సాఫీస్ దండయాత్ర.. రెండు నెలల్లో రెండు చిత్రాలు..!



‘బత్తా’ సినిమా విజయంతో మంచి జోష్‌లో ఉన్న కోలీవుడ్ స్టార్ హీరో, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఇప్పుడు వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇకపై బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో థియేటర్లలో సందడి చేయబోతున్నారు. ఇప్పటికే ఆయన నటిస్తున్న పలు క్రేజీ ప్రాజెక్టులు విడుదలకు సిద్ధమవుతుండగా, మరికొన్ని చిత్రాలు నిర్మాణ దశలో ఉన్నాయి. ముఖ్యంగా రాబోయే కొన్ని నెలల్లో విజయ్ సేతుపతి సినిమాలు వరుసగా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరుగుతోంది. విజయ్ సేతుపతి నటించిన క్రైమ్ థ్రిల్లర్ ‘ట్రైన్’ ముందుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రముఖ దర్శకుడు మిస్కిన్ తెరకెక్కించిన ఈ చిత్రంపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను గ్రాండ్‌గా విడుదల చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. మిస్కిన్ తనదైన ప్రత్యేకమైన మేకింగ్ స్టైల్‌తో ఈ సినిమాను రూపొందించినట్లు తెలుస్తోంది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం విజయ్ సేతుపతి అభిమానులకు ఎలాంటి అనుభూతిని అందిస్తుందో చూడాలి. ‘ట్రైన్’ విడుదలైన కొద్ది వారాలకే విజయ్ సేతుపతి మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. దర్శకుడు త్యాగరాజన్ కుమారరాజా తెరకెక్కిస్తున్న ‘పాకెట్ నావెల్’ (గ్రాశీఎనెవె చీశీజవశ్రీ) చిత్రాన్ని పొంగల్ కానుకగా జనవరి 14న విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. విభిన్నమైన కథాంశాలతో సినిమాలు రూపొందించే త్యాగరాజన్ కుమారరాజా, విజయ్ సేతుపతి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇలా డిసెంబర్, జనవరి నెలల్లో వరుసగా రెండు సినిమాలు విడుదల కానుండటం విశేషం. ఇక విజయ్ సేతుపతి కెరీర్‌లో మరో కీలకమైన ప్రాజెక్ట్ ‘స్లమ్‌డాగ్ 33 టెంపుల్ రోడ్’ (గ్రాశ్రీబఎనశీస్త్ర 33 ఎవఎజూశ్రీవ =శ్రీఎన). డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల విషయంలో ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియోతో చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ డీల్ త్వరలోనే కొలిక్కి వస్తే, సినిమాను 2027 ఫిబ్రవరిలో థియేటర్లలో విడుదల చేయాలని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పూరి జగన్నాథ్ మార్క్ యాక్షన్, విజయ్ సేతుపతి నటన కలిస్తే సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో కనిపిస్తోంది. మరోవైపు విజయ్ సేతుపతి నటిస్తున్న ‘ఇంజి వెల్లం’ సినిమా విడుదల తేదీపై కూడా చర్చ జరుగుతోంది.

రాజమౌళి వారణాసి.. తెలుగు రాష్ట్రాల్లో భారీ డీల్..!



రాజమౌళి-మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న మోస్ట్ అడ్వెంచరస్ అండ్ అవైటేడ్ మూవీ వారణాసి. ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా కనిపించనుంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్ వారణాసిపై అభిమానుల్లో భారీ ఆశలు పెంచేశాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ ఏడాది చివరికీ షూట్ ముగించేలా ప్లాన్ చేస్తున్నారు దర్శకధీరుడు. ఈ నేపథ్యంలోనే వారణాసికి సంబంధించి ఓ క్రేజీ టాక్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ మూవీ థియేట్రికల్ రైట్స్ కోసం భారీ డీల్ కుదిరిందని తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర భాషలకు సంబంధించిన థియేట్రికల్ రైట్స్ భారీ ధరకు అమ్ముడైనట్లు సమాచారం. ఈ మూవీ హక్కులను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ దాదాపు రూ.290 కోట్ల రికార్డ్ ధరకు సొంతం చేసుకున్నారని టాలీవుడ్ లేటెస్ట్ టాక్. అయితే దీనిపై ఎలాంటి అఫీషియల్ ప్రకటనైతే రాలేదు.భాషలు నేర్చుకోండి కాగా.. ఈ చిత్రాన్ని 2027, ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. రాజమౌళి చెప్పిన ప్రకారం ‘వారణాసి’లో రాముడు జీవించిన త్రేతాయుగం సీన్స్ కూడా ఉండనున్నాయి. ఇందులో భాగంగా మహేశ్.. శ్రీరాముడిగానూ కనిపించనున్నాడు.



మారుమూల గిరిజన గూడేల్లో సేవా వెలుగులు

- చిన్నారులకు విద్యా సామగ్రి.. మహిళలకు చీరలు, పురుషులకు దుప్పట్లు పంపిణీ
- అవకాశాలకు దూరంగా ఉన్న కుటుంబాలకు అండగా నేషనల్ సేవా ఫౌండేషన్

కొత్తగూడెం (సూర్యోదయ వార్త)

మారుమూల గిరిజన గ్రామాల్లోనూ సంక్షేమ ఫలాలు, విద్యా వెలుగులు విస్తరించాలనే లక్ష్యంతో నేషనల్ సేవా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. పట్టణాలకు దూరంగా, కనీస వసతులు, అవకాశాలు అందని గిరిజన ఆవాసాలను గుర్తించి పేద కుటుంబాలకు చేయూతనివ్వడంతో పాటు చిన్నారుల విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందించింది.

గిరిజన కుటుంబాలకు ఆప్యాయతతో అండ..

కొత్తగూడెం జిల్లాలోని చంద్రుకుంట (మర్రిగూడెం) గ్రామంలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు, పురుషులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కేవలం 30 కుటుంబాలు మాత్రమే నివసించే ఈ మారుమూల గిరిజన ఆవాసంలో ప్రజలు ప్రకృతితో మమేకమై, స్వయంగా వనరులను సమకూర్చుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అటువంటి కుటుంబాలకు అవసరమైన వస్త్రాలను అందించి ఫౌండేషన్ సభ్యులు ఆప్యాయతను చాటుకున్నారు.

చిన్నారుల చదువుకు ప్రోత్సాహం..

పాల్వంచ మండలం కారేగట్టు గ్రామంలోని ప్రీ-ప్రైమరీ పాఠశాల చిన్నారులకు పలకలు, బలపాలు, పుస్తకాలు పంపిణీ చేశారు. బాల్యంలోనే చదువుపై ఆసక్తి పెంపొందించడంతో పాటు, పేద విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడమే కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

సేవే లక్ష్యం.. సమాజాభివృద్ధే ధ్యేయం..

ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు చిన్ని బాబు అరిగెల మాట్లాడుతూ, కనీస వసరులు, అవకాశాలకు దూరంగా ఉన్న మారుమూల ప్రాంతాలకు సైతం చేరుకుని ఆయా సమాజాల అభివృద్ధికి తోడ్పడటమే తమ లక్ష్యమన్నారు. విద్య, వైద్యం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ, యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, సామాజిక సంక్షేమం వంటి రంగాల్లో ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ డాక్టర్ పి. శ్రీనివాసులు మార్గదర్శకత్వంలో, ప్రధాన కార్యదర్శి కనూరు శ్రీనివాస్ సహకారంతో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ అభివృద్ధి ఫలాలు అందాలి.. ఏ ఒక్కరూ వెనుకబడకూడదు అనే ఆశయంతో క్షేత్రస్థాయిలో అర్థవంతమైన మార్పు తీసుకురావడానికి నేషనల్ సేవా ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.